# కృప చేత ఏర్పరచబడిన శేషము

## The Remnant Chosen by Grace

**పాఠ్యోద్దేశము:** భూమిపై దేవుని రాజ్య పౌరులను గుర్తించడానికి పౌలు ఉపయోగించిన ఒలీవ కొమ్మ మరియు ముద్ద అను సాదృశ్యమును ధ్యానించుట కొరకు మరియు యూదులు మరియు అన్యులు ఇరువురి కొరకైన యేసుక్రీస్తు ప్రస్తుత సువార్తీకరణ కార్యక్రమాన్ని గ్రహించుట.

**లేఖనము :** రోమా 11:11-36

## పాఠము

**“అందరి యెడలను కరుణ చూపవలెనని దేవుడు అందరిని అవిధేయతా స్థితిలో మూసివేసి బంధించియున్నాడు.” రోమా 11:32.**

| యూదులు మరి లేవనంతగా పడునట్లు తొట్రిల్లిరా? 11:11 | లోకము దేవునితో సమాధానపడుట. 11:15. | నేను అన్యులైన మీతో మాట్లాడుచున్నాను. 11:13 |
|---|---|---|
| ఇశ్రాయేలు అతిక్రమము అనగా లోకమునకు ఐశ్వర్యము. 12వ వచనం.<br>దేవుడు యూదులను విసర్జించెను. 15వచనం.<br>యూదులు తమ స్వంత దేవుని చే అంటు కట్టబడిన ఒలీవ కొమ్మలుగా అభివర్ణించబడిరి. 17, 24 వచనాలు.<br>ఇది మనల్ని తిరిగి అబ్రాహాము నొద్దకు పంపును. ఒకటవ పాఠాన్ని తిరిగి పరిశీలించుము.<br>''వాగ్దాన సంబంధమైన పిల్లల''ని పిలువబడు అబ్రాహాము సంతానములో కొంతమంది అబ్రాహాము మొదలుకొని క్రీస్తు వరకు ఉన్న కాలములో దేవుని చేత విరిచి వేయబడినారు.<br>వారు గృహ నిర్వాహకత్వాన్ని త్రోసివేసి పోగొట్టుకొన్నారు (రోమా 9:1-5; 10:1-4; 11:1).<br>దేవుడు వారిలో కొందరి మనసులను మూసివేసి హృదయాల్ని కఠినపరిచాడు (రోమా 11:7-10,26; మత్తయి 13:11-17).<br>అవిశ్వాసమును బట్టి వారు విరిచి వేయబడ్డారు. 20వ వచనం.<br>ఇశ్రాయేలీయులు లేవలేనంతగా తొట్రిల్లిరా?<br>లేదు, ఏ మాత్రము కాదు! 11వ వచనం.<br>“వారును తమ అవిశ్వాసములో నిలువకపోయిన యెడల అంటుకట్టబడుదురు; దేవుడు వారిని మరల అంటుకట్టుటకు శక్తిగలవాడు.”11:23.<br>మనుష్యులుగా ఇశ్రాయేలు కొంతభాగము కఠిన మనస్సును అనుభవించారు - 25వ వచనం. సువార్త విషయమైతే వారు మిమ్మును బట్టి శత్రువులు గాని, ఏర్పాటు విషయమైతే పితరులను బట్టి ప్రియులై యున్నారు, ఏలయనగా, దేవుడు తన కృపావరముల విషయము లోను, పిలుపు విషయములోను పశ్చాత్తాపపడడు (రోమా 11:28, 29).<br>అయిననూ, వారు యేసు నందు తప్పక విశ్వాసముంచాలి. | ముద్దలో మొదటి పిడికెడు పరిశుద్ధమైనదైతే కొమ్మలును పరిశుద్ధములే 16వ వచనం.<br>యేసు మృతులలో నుండి పునరుత్థానుడై నందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగా ప్రభావముతో నిరూపింపబడెను (రోమా 1:4).<br>క్రీస్తు రాకముందు దేవుని వాగ్దానాలు మరియు నిబంధనల పట్ల నమ్మకంగా జీవించిన మనుష్యులందరు యేసు సిలువ మరణం ద్వారా పరిపూర్ణులుగా చేయబడ్డారు (హెబ్రీ. 11:39, 40).<br>యేసు ఇశ్రాయేలీయులకు సువార్త ప్రకటించిన తర్వాత అన్యులకు విశ్వాసపు ద్వారాలు తెరువబడినవి (రోమా 1:16, అపొ. కార్య. 14:27).<br>క్రైస్తవులు, యూదులు మరియు అన్యులు ఇరువురు ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవుని యందు ఆనందించుదురు, ఆయన ద్వారా ఇప్పుడు మనము సమాధానము పొందుకొని యున్నాము (రోమా 3:27-30; 5:11).<br>పరిశుద్ధత కొరకై యేసు చేసిన పనిని బట్టి క్రైస్తవులు సృష్టి యొక్క ప్రథమ ఫలాలతో ఏకమగుటకై మరలా జన్మించారు (యాకోబు 1:18; ప్రకటన 14:4).<br>క్రైస్తవులు పరిశుద్ధాత్మ యొక్క ప్రథమ ఫలాలను అనుభవించుదురు (రోమా 8:23).<br>అందరూ వేరు వలన బలము పొంది సహ యాన్ని పొందుతారు; అంటే క్రీస్తునందున్న ఆశీర్వాదములన్నియు పొందుకుంటారు. 17, 18 వచనాలు.<br>అన్యజనులు అతిశయింపరాదు, మన మందరం విశ్వాసము వలన నిలిచియున్నాము. 20వ వచనం.<br>క్రైస్తవుడు కృప నుండి పడి పోవచ్చును. 22వ వచనం.<br>యేసు తిరిగివచ్చునప్పుడు **ఆత్మీయ ఇశ్రాయేలు** ప్రథమ ఫలములుగా మృతుల పునరుత్థానము పొందుదురు (గలతీ. 6:16; ఎఫెసీ. 3:6; 1 కొరింథీ. 15:20-24). | ఇశ్రాయేలునకు రోషము పుట్టించుటకై అన్యజనులకు రక్షణ కలిగెను. 11వ వచనం.<br>ఇశ్రాయేలీయుల జాతి కొరకు ఇది పౌలు యొక్క నిరీక్షణ. 14వ వచనం.<br>అన్యులు ఒక అడవి ఒలీవ కొమ్మగా చిత్రించ బడ్డారు. 17వ వచనం.<br>అబ్రాహాముతో గల నిబంధనలలో దేవుడు ఉంచిన అడ్డు గోడలను యేసు పడ గొట్టే వరకు దేవుని యొక్క వాగ్దానములలో వారు **చేర్చబడ లేదు** (రోమా 1:18-32; ఎఫెసీ. 2:11-18).<br>అన్యులు దేవుని పట్ల అవిధేయులుగా ఉన్నారు. 30వ వచనం.<br>ఈ రోజు, ప్రపంచమంతటా, యేసుక్రీస్తు సువార్త చేత అన్యులు సువార్తీకరణ చేయబడుతున్నారు. కొంత మంది క్రైస్తవ యూదులతో దేవుడు సేద్యపరచు ఒలీవ చెట్టులోనికి వస్తున్నారు. 25వ వచనం.<br>యేసు సృష్టింతటిలో జేష్టుడై యున్నాడు. ఆయనకు అన్నింటిలో ఆధిపత్యం కలుగు నిమిత్తం మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను (కొలొస్స. 1:15-20). |

ఈ పాఠము మనల్ని పౌలు పత్రిక యొక్క రెండవ భాగములోని ముగింపునకు తీసుకొనివచ్చును. సంఘాలలో ఉన్న "నాగరికతల సంఘర్షణలను" బాగుచేయడానికి గనుక అతడు ఈ పత్రికను వ్రాసినట్లయితే, ఇది తప్పక అద్భుతాలను చేసేది. సంఘ సహవాసానికి ఎల్లప్పుడూ ఆటంకంగా ఉన్న అన్ని రకాల జాతి మరియు కుల సమస్యలకు ఇది విలువైనది. అయిననూ, ఇది సంఘం వెలుపలనున్న ఇతర సమాజమునకు మరియు యూదులకు మధ్యనున్న సంఘర్షణను పరిష్కరించలేదు. ఈ స్థాయిలో ఎల్లప్పుడూ సంఘర్షణ ఉండేది. ఇది గత శతాబ్దములో మరింత ఉధృతమైంది. 1940వ సంవత్సరాలలో ఇశ్రాయేలీయులు యెరూషలేములో తమ పతాకమును ఎగురవేసినప్పటినుండి తమ పొరుగువారితో వైరుధ్యాలను కలిగి యున్నారు.

క్రైస్తవ్యంతో తమ్మును తాము గుర్తింపచేసుకొను అనేకమంది ప్రజలు, అబ్రాహాముకు దేవుడిచ్చిన భూభాగము తమదని చెప్పుకొను ఇశ్రాయేలు వారిని సమర్థిస్తారు. ఐగుప్తు బానిసత్వము నుండి ఇశ్రాయేలీయులు విడిపించబడిన తర్వాత వారి కోసం భూమిని గెలుచుటకు దేవుడు యెహోషువను బలపరిచెను. ఇప్పుడు మన కాలంలో కూడా యూదులు అదే భూభాగమును గూర్చి వాదన చేస్తున్నారు. యేసే క్రీస్తని అంగీకరించని యూదులు యొర్దాను నదికి సముద్రానికి మధ్య నున్న సన్నని భూభాగము కొరకు ఇప్పటికీ ఎందుకు వాదించుదురో మనం అర్థం చేసుకొన గలము. ప్రశ్న ఏమిటంటే; "యేసే క్రీస్తని విశ్వసించు ప్రజలు కూడా వారి వాదనను ఎందుకు సమర్థిస్తున్నారు?" ఈ ప్రజలు తొమ్మిదవ అధ్యాయము నుండి పదకొండవ అధ్యాయము వరకు చదవాల్సిన అవసరమున్నది.

ఈ లేఖన భాగమునుండి వారి భూభాగాన్ని స్వాధీనపరచుకోవాలనే ఇశ్రాయేలీయుల హక్కును గూర్చి చాలా మంది తమ నమ్మకాన్ని కలిగియుండటం హాస్యాస్పదం. ఈ పాఠంలో మనం అభ్యసించిన అధ్యాయం:

> *విమోచకుడు సీయోనులోనుండి వచ్చి యాకోబులో నుండి భక్తిహీనతను తొలగించును; నేను వారి పాపములను పరిహరించినప్పుడు నా వలన వారికి కలుగు నిబంధన ఇదియే. రోమా 11:26, 27.*

పౌలు ప్రకారము, సంఘమైయున్న మనం గనుక విశ్వాసము వలన జీవించడం కొనసాగిస్తే ఇశ్రాయేలు వారంతా రక్షింపబడతారు. మనం ఇశ్రాయేలును ఎలా గుర్తిస్తున్నామనే దానిపై ఇదంతయు ఆధారపడియున్నది. దేవుని మాట తప్పిపోలేదు! పౌలు దీనిని ఎందుకు చెప్పగలిగాడు? దేవుని మాట తప్పిపోలేదు ఎందుకంటే, ఆయన కుమారుని సువార్త ద్వారా, యూదులు మరియు అన్యులు ఇరువురూ ఏర్పరచబడిన వారే. క్రైస్తవులు వాగ్దాన సంబంధమైన పిల్లలు, మనము శేషము క్రీస్తునందు దేవుని సంఘమైయున్నాము. దేవుని ప్రజల గుర్తింపును గూర్చిన "దేవుని మనస్సు"ను మనం చదివిన 4వ భాగంలోని మూడు అధ్యాయాలు బయలుపరిచాయి.

ముప్పై మూడవ వచనము నుండి ముప్పై ఆరవ వచనము వరకు ఉన్న లేఖనంలో పౌలు దేవునికి స్తుతి చెల్లించే భావాన్ని దయచేసి చదవండి.

## చర్చ కోసం ప్రశ్నలు

1. యేసుక్రీస్తు భూమి మీదకు వచ్చి తన పనిని చేయకముందు, ఇశ్రాయేలీయులు ఒక జాతిగా తమకు తాముగా ఏమి వెదుకుచున్నారు?
2. యేసుక్రీస్తు పరలోకానికి తిరిగి వెళ్లక ముందు అన్యులు తమకు తాముగా ఏమి వెదకుచున్నారు?
3. తమ స్వజనుల కోసం అన్యుల నుండి వచ్చిన క్రైస్తవులు ఏమి చేయాలని పౌలు కోరాడు?
4. యూదులతో గల తమ సంబంధములో అన్యుల నుండి వచ్చిన క్రైస్తవులు ఏమి చేయకూడదని పౌలు కోరాడు?
5. ఇశ్రాయేలు అతిక్రమించినందున అన్యులకు తమ ప్రయోజనాలను గూర్చి పౌలు చెప్పిన సంగతులను పేర్కొనుము.
6. "ఒలీవ చెట్టు యొక్క సారవంతమైన వేరు" అను పదజాలము ఏమి సూచించుచున్నది?
7. ఇరవై నాల్గవ వచనంలో "వారి స్వంత ఒలీవ చెట్టు అనుటలో పౌలు భావమేమిటి?
8. "ఒక్కసారి కృపలో ఉంటే-ఎల్లప్పుడూ కృపలో ఉన్నట్లు" అనే దానిలో పౌలు నమ్మినట్లు కనబడదు ఎందుకనో తెలియజేయుము.
9. క్రీస్తునందు దేవునితో గల సహవాసము నుండి కొంతమంది యూదులు తొలగింపబడ్డారు. దేవుని నిజమైన ఇశ్రాయేలుగా మారటానికి వారేమి చేయాలి?